రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

లక్షెట్టిపేట, డిసెంబర్5 : లక్షెట్టిపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నంబాల గ్రామానికి చెందిన రాళ్ల బండి సురేందర్(33) మృతి చెందినట్లు ఎస్ సతీశ్ గురువారం తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం సురేందర్ బైక్‌పై మంచిర్యాలలో ఉండే సోదరి వద్దకు వెళ్తున్నాడు. ఎదురుగా లక్షెట్టిపేట వైపు వస్తున్న కోళ్ల వ్యాన్ డ్రైవర్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో సురేందర్ తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతిచెందాడు. లక్షెట్టిపేట ఎస్ఐ-2 రామయ్య ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి అన్న సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లైంగిక వేధింపులపై కానిస్టేబుల్ భర్తపై ఫిర్యాదు

దండేపల్లి, డిసెంబర్ 5: దండేపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత అదే గ్రామానికి చెందిన మహిళా కానిస్టేబుల్ భర్త లైంగికంగా వేధించాడంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..భర్తతో కలిసి పాలం వద్ద పని చేస్తున్న సమయంలో సదరు వ్యక్తి లైంగికంగా వేధించాడన్నారు. ఈ విషయంపై అడిగితే బెదిరించాడని ఫిర్యాదు చేసింది.

థియేటర్‌పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకుడి అరెస్ట్

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 5: చెన్నూర్ పట్టణంలోని శ్రీనివాస థియేటర్‌పై దాడి చేసినందుకు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బజ్జూరి వినయ్‌తో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు చెన్నూర్ సీఐ రవీందర్ తెలిపాడు. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ వెల్లడించారు. చెన్నూర్ పట్టణానికి చెందిన బజ్జూరి వినయ్ తన స్నేహితులతో కలిసి గురువారం శ్రీనివాస థియేటర్ యజమాని అయిన కుర్మ రాజమల్లాగౌడ్ వద్దకు వెళ్లి 'పుష్ప-2' సినిమా ఎందుకు థియేటర్‌లో ప్రదర్శించడం లేదని అడిగి వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపటి తర్వాత వచ్చి థియేటర్ గేటు తాళం పగుల గొట్టి లోనికి వెళ్లి రాళ్లతో టాకీస్ అద్దాలు ధ్వంసం చేశారు. రాజమల్లాగౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బజ్జూరి వినయ్‌తో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపాడు. కాంగ్రెస్ నాయకుల ఆగడాలను ఎమ్మెల్యే వివేక్ అడ్డుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

పాఠశాల సందర్శన

దండేపల్లి, డిసెంబర్ 6: దండేపల్లి మండలంలోని గూడెం, వెల్గనూర్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి చిన్నయ్య గురువారం సందర్శించారు. పాఠశాలలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులు అభ్యాసన స్థాయిని పెంపొందించుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనానికి వాడే కూరగాయలు, నూనె నాణ్యమైనది వాడాలన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించి, ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కమలాకర్, అంబాజీ, సీఆర్పీ ఉగ్గె రమేశ్, తదితరులు ఉన్నారు.

గీతా ప్రశాంతి నిలయం వార్షికోత్సవాలు

శ్రీరాంపూర్, డిసెంబర్ 5 :
శ్రీరాంపూర్ ఆర్కే 6కాలనీలోని గీతా ప్రశాంతి నిలయం 26వ వార్షికోత్సవాల పోస్టర్‌ను గురువారం గీతా ప్రభోదకులు దాసరి రాజేశం విడుదల చేశారు. ఈ నెల 9 నుంచి 11 వరకు గీతా ప్రశాంతి నిలయం వార్షికోత్సవాలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ నెల 9న కృష్ణాకాలనీలోని గీతా మందిర్‌లో భక్తులతో శోభాయాత్ర, 10న మహిళా మాతలతో సామూహిక కుంకుమార్చనలు, 11న సంపూర్ణ గీతా హవణ యజ్ఞాలు, విద్యార్థులతో గీతా శ్లోకాల పారాయణ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రశాంతి నిలయం వార్షికోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గీతా సత్సంగ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ డీడీ ప్రసాద్, మల్లేశ్, లక్ష్మీనారాయణ, రాజమౌళి, లక్ష్మి పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ అధికారులు

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 5: మండలంలోని శివలింగాపూర్‌లో గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ రేంజ్ అధికారి ప్రభాకర్ గ్రామస్తులకు వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అటవీ చట్టాలను ఉల్లంఘిస్తే శిక్షలపై వివరించారు. కిష్టంపేటలోని అర్బన్ పార్కు (వనవిహార్) లో పలు పాఠశాల విద్యార్థులకు వన విహార్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో శివకుమార్, సెక్షన్ అధికారి అంజయ్య, ఎఫ్‌బీవోలు సంధ్య పాల్గొన్నారు.

బాలికలు స్వీయ రక్షణతో మెలగాలి

దండేపల్లి, డిసెంబర్ 6 : బాలికలందరూ స్వీయ రక్షణ పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి సూచించారు. గురువారం మంచిర్యాలకు చెందిన భరోసా సహాయక కేంద్రం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పెద్ద వాళ్లతో ఎలా మెలగాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమాజ పరిస్థితులు గమనిస్తూ మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం సభ్యులు ప్రమీళ, పుష్పలత, రజిని, పద్మావతి, రమాదేవి, తదితరులు ఉన్నారు.

పెట్రోల్ దొంగిలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 5: మంచిర్యాల మున్సిపల్ పారిశుధ్య వాహనంలో నుంచి పెట్రోల్‌ను దొంగిలించిన డ్రైవర్ దాసరి సుమన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ మారుతి ప్రసాద్‌కు వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ వాహనంలో ఉండాల్సిన ఐదు లీటర్ల పెట్రోల్‌ను సీసాల్లో నింపుకుని దొరికిపోయిన డ్రైవర్‌పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. 60 ఏళ్లకు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించాలని తాము ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నా పట్టించుకోని అధికారులు 35 ఏళ్లు ఉన్న బరిగెల రమేశ్ స్థానంలో ఆయన తమ్ముడు సురేశ్ పేరును, 37 ఏళ్లు ఉన్న మాడుగుల స్వామి స్థానంలో బరిగెల నవీన్ పేరును ఎలా ఎక్కించారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగర్ల ఆశయ్య, శ్యాంకుమార్, కుమారస్వామి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలతో స్నేహభావం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ కుమారస్వామి

తాండూర్, డిసెంబర్ 5 : యువతలో పరస్పరం స్నేహభావం బలపడేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే కుమారస్వామి అన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయ ఆవరణలోని మైదానంలో తాండూర్ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు మైదం అనిల్‌కుమార్, మాసాడి శశివర్ధన్, సాలిగామ శివ, ఎండీ అలీం ఖాన్, సహాన కిరణ్, సల్మాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ మృతికి సంతాపం

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

తాండూర్, డిసెంబర్ 5 : మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ చల్లూరి శాంత గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతి చెందిన సంఘటన తెలుసుకున్న ఐసీడీఎస్ బెల్లంపల్లి సీడీపీవో స్వరూపారాణి, సూపర్‌వైజర్లు రమాదేవి, స్వరూపారాణి, తోటి అంగన్‌వాడీ టీచర్లు మండలంలోని నాయకులు ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దహనసంస్కారం (మట్టి ఖర్చులకు) ప్రభుత్వం నుంచి అందించాల్సిన రూ.20వేలను చల్లూరి శాంత పెద్ద కుమారుడికి సీడీపీవో అందించారు. మృతదేహం వద్ద సీఐటీయూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు అబ్బోజు రమణ, అంగన్‌వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు జే బానుమతి, సీపీఎం మండల కార్యదర్శి దాగాం రాజారాం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు భానేశ్, వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు.

టార్ఫాలిన్‌లోనే వడ్లు ఆరబెట్టాలి

- మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్

కొత్తపల్లిలో రైతులకు సూచనలిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

భీమారం, డిసెంబర్ 5 : రైతులు టార్పాలిన్‌లోనే వడ్లు ఆరబెట్టుకోవాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. గురువారం మండలంలోని కొత్తపల్లి, మద్దికల్‌లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు నాణ్యమైన వరిధాన్యాన్ని మాత్రమే సెంటర్‌కు తేవాలని సూచించారు.

రైతుల ఖాతాల్లో రూ.10.80 కోట్లు జమ

హాజీపూర్, డిసెంబర్ 5 : జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన రూ.10.80 కోట్లు సంబంధిత 673 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ తెలిపారు. 11,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నట్లు తెలిపారు, 13 రైస్ మిల్లులకు సీఎంఆర్‌కు అనుమతించినట్లు తెలిపారు.

వర్గీకరణను అడ్డుకుంటే ఊరుకోం :ఎమ్మార్పీఎస్

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్‌వర్మ

శ్రీరాంపూర్, డిసెంబర్ 5 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో అడ్డుకోవాలని చూసినా వాళ్ల భరతం పడుతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చుంచు శంకర్ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేశ్ హెచ్చరించారు. గురువారం శ్రీరాంపూర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి పదవి కోసం కులాన్ని అడ్డుపెట్టుకొని మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. మాదిగలను ఎమ్మెల్యే వివేక్ విమర్శించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేలుగా గడ్డం కుటుంబం మాదిగలకు చేసిందేమీలేదన్నారు. మంద కృష్ణ మాదిగపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించు కోవాలని హెచ్చరించారు. చేవెళ్ల సభలో ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు ఇచ్చి ఇప్పుడు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. చెన్నూర్‌లో ఎమ్మెల్యే వివేక్ ఎక్కడికి వెళ్లినా మాదిగలు తీవ్రంగా నిలదీస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ కార్యదర్శి గద్దల బానయ్య, నాయకులు రాజమల్లు, కోండ్ర లింగయ్య, నక్క ఆంజయ్య, చిప్పకుర్తి వెంకటేశ్, సంహాచలం, స్వామి, చంద్రగిరి నరేశ్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉమాకాంత్

మంచిర్యాల (ఏసీసీ), డిసెంబర్ 5: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా న్యాయవాది నస్పూరి ఉమాకాంత్ నియమితులయ్యారు. గురువారం జిల్లాకేంద్రంలో జిల్లా అధ్యక్షుడు డా. ఉదారి చంద్ర మోహన్ గౌడ్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు.

'చలో బస్‌భవన్' కు తరలిన ఆర్టీసీ కార్మికులు

హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న మంచిర్యాల ఆర్టీసీ యూనియన్ నాయకులు

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 5: ఆర్టీసీ జేఏసీ హైదరాబాద్‌లో గురువారం తలపెట్టిన చలో బస్‌భవన్ కార్యక్రమానికి మంచిర్యాల డిపోకు చెందిన పలువురు కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తరలివెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం టీజీఎస్ఆర్టీసీ జేఏసీ ఈ నెల 5న చలో బస్‌భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మంచిర్యాల డిపో ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి, జేఏసీ డిపో కన్వీనర్ గోలి శంకర్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలని, వెల్ఫేర్ కమిటీలను రద్దు చేయాలని, సంపూర్ణ ఆరోగ్య భద్రతను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బస్సుల్లో టికెట్ తీసుకునే బాధ్యతను పూర్తిగా ప్రయాణికులకే చేయాలని, మహాలక్ష్మి స్కీంలో మహిళలకు ఫ్రీ జర్నీ పాసులను అందజేయాలని, 2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చేయాలని, బ్రేడ్ విన్నర్ స్కీంలో ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి సబ్సిడీతో ఇవ్వాలని, మహిళా ఉద్యోగులందరికీ రాత్రి 8గంటల లోపు ముగిసే డ్యూటీలను కేటాయించాలని, రిటైర్డ్ ఉద్యోగులందరికీ అన్ని రకాల సెటిల్మెంట్లు వెంటనే చేయాలని, పెంచిన పని వారాలు తగ్గించాలని, కొత్త బస్సులను కొని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల నుంచి చలో బస్‌భవన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలివెళ్లిన వారిలో పీ రాజేశం, ఎం శ్రీనివాస్, ఎన్ శివారెడ్డి, నారాయణ, శ్రీధర్, శ్రీకాంత్, సమ్మయ్య, బీ శ్రీనివాస్, రాజయ్య, ఆర్ మల్లు, శంకర్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన చట్టంపై అవగాహన ఉండాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 5: బాల్య వివాహాల నిరోధక చట్టంపై ప్రతి విద్యార్థినికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలతో జీవన ప్రమాణంలో ఎన్నో ఇబ్బందులు తేస్తాయని తెలిపారు. బాల కార్మిక నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం బాల్య వివాహాల నిరోధానికి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది నరహరి, అంజని దేవి, పాఠశాల హెడ్మాస్టర్ జంగు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

కాసిపేట : కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

తాండూర్, డిసెంబర్ 5 : దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశమని జిల్లా సెక్టోరల్ అధికారులు కే చౌదరి, సత్య నారాయణ మూర్తి, మండల విద్యాధికారి ఎస్ మల్లేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్‌రెడ్డి, సుభాష్, ఫిజియోథెరపీ సాత వెంకటేశ్, ఐఈఆర్పీలు వెంకటేశ్వర్లు, సతీశ్, పిల్లల తల్లిదండ్రులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట, డిసెంబర్ 5 : కాసిపేటలోని ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఎంఈవో ముక్తవరపు వెంకటేశ్వర స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట కాంప్లెక్స్ హెచ్ఎం మామిడిపెల్లి సాంబమూర్తి, సెక్టోరల్ ఆఫీసర్లు చౌదరి, సత్యనారయణ మూర్తి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఉష, ఐఈఆర్పీ శ్రీలత, సీసీవో రాంబాబు, ఫిజియోథెరపిస్ట్ కుమారస్వామి పాల్గొన్నారు.

తాండూర్ : బహుమతులు అందజేస్తున్న అధికారులు

లక్షెట్టిపేట, డిసెంబర్ 5 : మండలంలోని వెంకట్రావుపేట గ్రామ భవిత కేంద్రంలో గురువారం దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో హెలన్‌డార్థి, కేంద్రం నిర్వాహకులు, శంకర్, రమేశ్, తదితరులున్నారు.

ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం

మాట్లాడుతున్న మంచిర్యాల డీఏవో కల్పన

మందమర్రి రూరల్, డిసెంబర్ 5: మండలంలోని సండ్రోన్నపల్లి గ్రామ శివారులోని రైతు వేదికలో గురువారం ప్రపంచ నేల దినోత్సవాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి జీ.కిరణ్మయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జీ.కల్పన పాల్గొని రైతులతో మాట్లాడారు. నేల సహజత్వాన్ని, సారవంతాన్ని పెంచడానికి చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు. పత్తి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ)బానోత్ ప్రసాద్, మండల విస్తీర్ణ అధికారి ముత్యం తిరుపతి, కనకరాజు, రైతులు పాల్గొన్నారు.

వేమనపల్లి, డిసెంబరు 5 : ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా వేమనపల్లిలోని రైతు వేదికలో ఏవో వీరన్న రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రుక్సార్ సుల్తానా, రైతులున్నారు.

కాసిపేట, డిసెంబర్ 5 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి, ధర్మరావుపేట రైతు వేదికల్లో నేల ప్రాముఖ్యత, సమీకృత పోషక యాజమాన్యం, మట్టి నమూనాల సేకరణపై మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు నాగ దిష్టి, రమ్య, రైతులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణ

హాజీపూర్, డిసెంబర్ 5 : ప్రపంచ నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హాజీపూర్ మండలంలోని గుడిపేట గ్రామంలోని వ్యవసాయ భూములను మట్టిని సేకరించినట్లు మండల ఏవో కృష్ణ తెలిపారు. ఆదిలాబాద్‌లోని మట్టి పరీక్షా కేంద్రానికి పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కొమురయ్య, మౌనిక, ప్రసన్నతో పాటు రైతులు పాల్గొన్నారు.

తాండూర్, డిసెంబర్ 5 : భవిష్యత్ తరాలకు సుస్థిరమైన నేలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏవో కే సుష్మ అన్నారు. కొత్తపల్లి రైతువేదికలో ప్రపంచ మృత్తిక (నేలల) దినోత్సవం సందర్భంగా రైతులకు నేల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఏఈవోలు శంకర్, ధన లక్ష్మి, వెంకటేశ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, డిసెంబర్ 5 : ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని రైతు వేదికల్లో మండల ఏవో ప్రేమలత అధ్యక్షతన ఏఈవోలు రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా సాగు చేయాల్సిన పంటలపై వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవోలు అంజన్న, ఘన్‌శ్యాం, కవిత, కల్పన, ఆదిత్య వర్ధన్, సిద్ధార్థ, రష్మిత పాల్గొన్నారు.

పెంచికల్ పేట్, డిసెంబర్ 5 సహజంగా నేల సారాన్ని పెంచుకోవాలని ఏవో మనిషా అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలు జాగ్రత్తలు సూచనలతో కూడిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఆమె వెంట ఏఈవో శ్రీవిద్య, రైతులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 5 :కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. విజయోత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్, సతీశ్ తదితరులున్నారు.

గంజాయి పట్టివేత

చింతలమానేపల్లి, డిసెంబర్ 5 : మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామానికి చెందిన హరిదాస్ సర్దార్ గంగాపూర్ శివారులోని కెనాల్ రోడ్డులో విక్రయించేందుకు తెచ్చిన 181.30 గ్రాముల గంజాయిని గురువారం పట్టుకున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకుని హరిదాస్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిషేధిత గంజాయి, మత్తు పదార్థాలు అమ్మినా, కొన్నా, తాగినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గంజాయి విక్రేత అరెస్ట్

వాంకిడి, డిసెంబర్ 5: ఇంట్లో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం వాంకిడి మండలంలోని సావాతి గ్రామానికి చెందిన సెండే శంకర్‌రావు మహారాష్ట్ర నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. రూ.40 వేలు విలువ చేసే 1600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఎస్ఐ వెంకటేశ్, ఏఎస్ఐ పోశెట్టి, పీసీలు మధు, రమేశ్, దేవేందర్, సంజీవ్ తదితరులు ఉన్నారు.

'రైతు గోస' కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు

లక్షెట్టిపేట, డిసెంబర్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'రైతు గోస' కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో బీజేపీ నాయకులతో సమావేశమై ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమవుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల వైఖరికి నిరసనగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేశారు. అక్కడికి పోలీసులు చేరుకొని వారిని చెదరగొట్టి వ్యాన్‌లో పోలీస్ స్టేషన్‌కు తరలించారు బీజేపీ జిల్లా అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ఒత్తిడి తేవడంతోనే తమను పోలీసులు అడ్డుకుంటున్నారని, ప్రతి పక్ష నాయకులపై అక్రమ కేసులను పెట్టిస్తున్నారని ఆరోపించారు. రైతులపై ఎమ్మెల్యేకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని, అన్ని రకాల సన్న ధాన్యాన్ని బోనస్ ఇవ్వాలని, కౌలు రైతులకు, రైతు కూలీలకు 12వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో బీజేపీ నాయకులను వ్యాన్‌లో పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

పోటా పోటీగా నిరసనలు..

అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు చేపట్టిన రైతుగోస కార్యక్రమానికి పోటీగా కాంగ్రెస్ నాయకులు ప్రధానీ మోడీ చేసిన అభివృద్ధి ఏమిటి ? అని ప్రశ్నిస్తూ నిరసన కార్యక్రమానికి సిద్ధమయ్యాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి బీజేపీ నాయకులను స్టేషన్‌కు తరలించారు. అనంతరం అక్కడ కాంగ్రెస్ నాయకులు బీజేపీకి వ్యతిరేకంగా రాస్తారోకో చేపట్టారు.

దళారుల నుంచి రైతులను కాపాడాలి

డీఆర్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కాగజ్‌నగర్, డిసె